# అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తాం

- ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి



జెండాకు వందనం చేస్తున్న ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, చిత్రంలో కలెక్టర్, ఎమ్మెల్యే, ఎస్పీ



పరేడ్ గ్రౌండ్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

నాగర్‌కర్నూల్, ఆగస్టు 15 (నమస్తే తెలంగాణ) : జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, కలెక్టర్ బదావత్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్‌తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మహాత్మాగాంధీ, అంబేద్కర్, సర్దార్ వల్లభాయ్ పటేల్, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, బాబు జగ్జీవన్‌రామ్ వంటి ఎందరో సమరయోధుల పోరాటాల ఫలితంగా స్వేచ్ఛాస్వాతంత్ర్య ఫలాలు అనుభవిస్తున్నామన్నారు. మహనీయులను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సకల జనుల సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసేందుకు ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. ప్రతి మహిళకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా జిల్లాలో ఇప్పటికే దాదాపు 2కోట్ల 76లక్షల 60వేల మంది ఈ పథకాన్ని వినియోగించుకున్నారన్నారు. దాదాపు రూ.641కోట్లు మహిళలకు ఆదా చేయడం జరిగిందన్నారు. రూ.500లకు సిలిండర్ పథకం ద్వారా లక్షా 3,662 మంది లబ్ధిపొందుతున్నారన్నారు. గృహజ్యోతి ద్వారా 90వేల మందికి లబ్ధిచేకూరుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో రూ.22వేల కోట్లతో రాష్ట్రంలో 4.50లక్షల ఇండ్లను నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. 7.38లక్షల ఎకరాలకు రూ.369కోట్ల నిధులను రైతుభరోసా కింద ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అలాగే వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. వివిధ శాఖల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు ప్రశంసా పత్రాలను అందించారు. స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించారు.

## దేశ నాయకులను ఆదర్శంగా తీసుకోవాలి

నాగర్‌కర్నూల్, ఆగస్టు 15 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో కలెక్టర్ బదావత్ సంతోష్, ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, బీజేపీ కార్యాలయం వద్ద పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు, మాజీ మంత్రి నాగం ఇంటి వద్ద బీఆర్‌ఎస్ నేతలతోపాటు పలు ప్రభుత్వ, ప్రైవేట్ శాఖల కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లోనూ, కార్మిక సంఘాలు, కులసంఘాల ఆధ్వర్యంలోనూ జాతీయ జెండాను ఎగరవేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద కూచుకుళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వికలాంగులకు వీల్ చైర్లను ఎమ్మెల్యే తన సతీమణితో కలిసి పంపిణీ చేశారు. దేశ నాయకులను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

***రక్తదాన శిబిరం..***

జిల్లా కేంద్రంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో మైల్‌స్టోన్ యూత్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సురేనంద్ర, యూత్ సభ్యులు కృష్ణకుమార్, నాని, నరేశ్ పాల్గొన్నారు.

## మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ప్రభుత్వ దవాఖానలో జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, ఆగస్టు 15 : మహనీయుల స్ఫూర్తితో అభివృద్ధిలో ముందుకు సాగుదామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. క్యాంప్ కార్యాలయం, ప్రభుత్వ కమ్యూనిటీ దవాఖానలో ఎమ్మెల్యే జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి పాటుపడుతానని చెప్పారు. అలాగే మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ ఎడ్మ సత్యం, పీఏసీసీఎస్‌లో చైర్మన్ జనార్దన్‌రెడ్డి, మున్సిపల్ మెజిస్ట్రేట్ కార్యాలయంలో న్యాయమూర్తి శ్రీదేవి జాతీయ జెండాను ఎగురవేశారు.

***రోడ్డు నిబంధనలపై అవగాహన..***

కల్వకుర్తి పట్టణంలో మానవతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం రోడ్ సేఫ్టీ అవేర్‌నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరయ్యారు. బైక్ నడిపి రోడ్ సేఫ్టీ ర్యాలీని ప్రారంభించారు.

***అప్రమత్తంగా ఉండాలి..***

వెల్దండ, ఆగస్టు 15 : వాహనాలు నడిపేటప్పుడు ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మానవతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణ కోసం హైదరాబాద్‌కు చెందిన వండర్స్ రైడర్స్ గురువారం కొత్త గేట్ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బైక్ ర్యాలీని ప్రారంభించారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## గుర్తు తెలియని మృతదేహం లభ్యం

కొల్లాపూర్, ఆగస్టు 15 : పట్టణ సమీపంలోని గుండ్ల చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై వృషికేష్ గురువారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. 40ఏండ్ల వయసు మగ వ్యక్తి గుండ్ల చెరువులో తేలియాడుతూ కనిపించినట్లు స్థానికులు సమాచారం ఇవ్వడంతో మృతదేహాన్ని బయటకు తీశారు. కుడిచేతిపై శివనీల పేరు ఉన్నట్లు తెలిపారు. సమాచారం తెలిస్తే సంప్రదించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOT FOR SALE
★జడ్చర్ల టౌన్‌లో @ DTCP, RERA అప్రూవ్డ్ వెంచర్‌లో వెంటనే ఇళ్ళు కట్టుకోవడానికి అనువైన ప్లాట్స్, సీసీ రోడ్స్, బ్యాంక్ లోన్‌తో కలవు. 6309977999
NT- 40

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794



కొల్లాపూర్ బీఆర్‌ఎస్ కార్యాలయం వద్ద జెండా ఎగరవేసిన నాయకులు



కల్వకుర్తి రూరల్ : చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు



వెల్దండలో అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



వంగూరు : జెండాకు వందనం చేస్తున్న ట్రాన్స్‌కో ఏఈ మేఘనాథం

# మురిసిన మువ్వన్నెల జెండా

- ఊరూ వాడా రెపరెపలాడిన జాతీయ పతాకం
- వీధుల్లో వేకువజామున ప్రభాతభేరి
- దేశ నాయకుల వేషధారణలో చిన్నారులు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఊరువాడా త్రివర్ణ జెండాలు రెపరెపలాడాయి. గురువారం వేకువజామునే ప్రభాతభేరితో వేడుకలు ఆరంభమయ్యాయి. విద్యార్థులు వీధుల్లో జాతీయ నేతలను స్మరించుకుంటూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యాసంస్థలు, పార్టీ కార్యాలయాలతోపాటు యువజన, ప్రజా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేసి దేశభక్తిని చాటుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు ఎంతో అలరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఎగురవేసి ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

- నమస్తే నెట్‌వర్క్, ఆగస్టు 15



జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ గీతాలకు నృత్యం చేస్తున్న విద్యార్థినులు



జాతీయ జెండాతో చిన్నారి



చారకొండలో జెండా ఎగరవేస్తున్న తాసీల్దార్ ప్రమీల



ఉప్పునుంతల : జెండాను ఎగరవేస్తున్న తాసీల్దార్



అమ్రాబాద్ తాసీల్దార్ కార్యాలయంలో..



తాడూరు : సెల్యూట్ చేస్తున్న అధికారులు



ఊర్కొండ : మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో..



కోడేరు : సింగిల్ విండో కార్యాలయంలో..



బిజినేపల్లి తహసీల్దార్ కార్యాలయంలో..



తిమ్మాజిపేట : పీఏసీసీఎస్ కార్యాలయం వద్ద..



అచ్చంపేట టౌన్ : అచ్చంపేటలో కోర్టు ఆవరణలో..



లింగాల : పోలీస్‌స్టేషన్ ఆవరణలో..



బల్మూరు : ఎంపీడీవో కార్యాలయం వద్ద..



పెంట్లవెల్లిలో ఎంపీడీవో కార్యాలయం వద్ద..

## 200 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

అచ్చంపేటరూరల్, ఆగస్టు 15 : మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. 200 మీటర్ల జాతీయ జెండాతో నాయకులు, అభిమానులు ఏర్పాటు చేసిన ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అలాగే జీఎన్‌ఆర్ పాఠశాల విద్యార్థులు 100 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు.

## చెరువుకట్ట మరమ్మతు పనుల పరిశీలన



పెద్ద చెరువును పరిశీలిస్తున్న మాజీ ఎంపీపీ ప్రతాప్‌గౌడ్, ఇరిగేషన్ అధికారులు

పెద్దకొత్తపల్లి, ఆగస్టు 15 : మండలంలోని వెన్నచర్ల పెద్ద చెరువు కట్ట మరమ్మతు పనులను ఇరిగేషన్ ఈఈ రవీందర్, డీఈ విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ ప్రతాప్‌గౌడ్‌తో కలిసి పరిశీలించారు. నక్కలపల్లిలో ఇండ్ల మధ్య ఉన్న విద్యుత్‌లైన్ మరమ్మతు పనులను పరిశీలించి రూ.5కోట్ల వ్యయంతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ బాలస్వామి, మాజీ ఎంపీటీసీ రవికుమార్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పలకల పంపిణీ

ఊర్కొండ, ఆగస్టు 15 : మండలంలోని ఊర్కొండపేటలో గురువారం వాహిదొద్దీన్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పలకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ యువకులు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్రాంచ్ కెనాల్‌ను సందర్శించిన మంత్రి జూపల్లి



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

కోడేరు, ఆగస్టు 15 : మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం (ఎంజీకేఎల్ఐ)లో భాగంగా నిర్మితమైన పస్పుల పాన్గల్ బ్రాంచ్ కెనాల్‌ను గురువారం ఎక్సైజ్, పర్యాటక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్వలో జమ్ము, కంపచెట్లు ఏపుగా పెరిగినందునా చివరి ఆయకట్టు రైతుల పొలాలకు సాగునీరు అందడం లేదన్నారు. వెంటనే జమ్ము, కంపచెట్లను తొలగించాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న ప్రతి నీటిబొట్టును రైతుల పొలాలకు పారించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో సాగునీటి శాఖ సీఈ విజయభాస్కర్‌రెడ్డి, ఈఈ రవీందర్, మాజీ ఎంపీపీ రామ్మోహన్‌రావు, అధికారులు పాల్గొన్నారు.

## హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



నిరసన తెలుపుతున్న రామన్న కుటుంబ సభ్యులు

కొల్లాపూర్, ఆగస్టు 15 : ఎంపీ ఎన్నికలకు ముందు హైదరాబాద్‌లో సింగోటం రామన్నను హత్య చేసిన వారిని ఇంత వరకు అరెస్టు చేయలేదని, వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సింగోటం రామన్న తల్లి చంద్రకళ, సోదరి స్రవంతి గురువారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. తమ కుటుంబానికి తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలన్నారు.

## క్రీడా దుస్తులు పంపిణీ

తిమ్మాజిపేట, ఆగస్టు 15 : మండలంలోని బావాజిపల్లి యూపీఎస్‌లో కూచుకూళ్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులను గురువారం పంపిణీ చేశారు. 90 మంది విద్యార్థులకు ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి ఇవ్వాలని సూచించగా, స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు అందజేశారు. ఆర్‌సీతండాలో పాఠశాలకు రాత్లావత్ శ్రీను పోడియంను అందించారు. మారేపల్లిలో పాఠశాలకు రంగులు వేసిన దాతలను జెండా పండగ సందర్భంగా ఉపాధ్యాయులు సన్మానించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌యాదవ్, రామకృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల అభివృద్ధికి పాటుపడాలి

కల్వకుర్తి రూరల్, ఆగస్టు 15 : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో దాతలు భాగస్వామ్యం కావాలని హెచ్‌ఎం నెహ్రూప్రసాద్ కోరారు. గురువారం మండలంలోని లింగసానిపల్లి యూపీఎస్‌కు దాత బృంగి కిరణ్‌కుమార్ రూ.80వేల విలువగల క్రీడా పరికరాలు వితరణ చేశారు. దాతను ఘనంగా సత్కరించారు.

## పాఠశాలకు వాటర్‌ప్లాంట్ వితరణ

అమ్రాబాద్, ఆగస్టు 15 : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా లయన్స్‌క్లబ్ అచ్చంపేట ఆధ్వర్యంలో పదర మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు గురువారం తాగునీటి కోసం వాటర్‌ప్లాంట్ వితరణ చేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ మెంబర్ విసనకర్రల జంద్రకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్య నిమిత్తం వారికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో వాటర్ ప్లాంట్‌ను అందజేశామన్నారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ వెంకటేశ్, సెక్రటరీ శ్రీనివాస్, సభ్యులు లింగాచారి, విజయ్‌కుమార్, నరేశ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

వెల్దండ, ఆగస్టు 15 : మండల కేంద్రానికి చెందిన రాము ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న బాల్యమిత్రులు బాధితుడిని గురువారం పరామర్శించి రూ.21వేల నగదును అందజేసి తమ వంతు చేయూతనందించారు. కార్యక్రమంలో బాల్యమిత్రులు చంద్రకాంత్‌గౌడ్, అశ్రఫ్, శ్రావణ్, ఆనంద్, వెంకటేశ్, మల్లేశ్, కొండల్, నరేశ్ ఉన్నారు.

## పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలి

తాడూరు : రాష్ట్రంలోని పేదలందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బాల్‌నర్సింహా డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం పార్టీ మండల సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ రైతుభరోసా ఇవ్వలేదన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఇండ్లు కూలిపోయి ప్రాణనష్టం జరిగిందన్నారు. ఇండ్లు కట్టుకోలేని పేదలు శిథిలావస్థలోని ఇండ్లల్లో ప్రాణభయంతో జీవిస్తున్నారన్నారు. ప్రభుత్వం డబుల్‌బెడ్రూం ఇండ్లను మంజూరు చేయాలన్నారు. స్థలం ఉన్న పేదలకు రూ.6లక్షలు ఇవ్వాలన్నారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు వెంకటయ్య, నాయకులు శివశంకర్, కుతుబుద్దీన్, కుర్మయ్య, చంద్రయ్యగౌడ్, వెంకటస్వామి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహావిష్కరణ

తిమ్మాజిపేట, ఆగస్టు 15 : మండల కేంద్రంలో శుక్రవారం సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నట్లు గౌడ సంఘం మండలాధ్యక్షుడు నాగరాజుగౌడ్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్ సమీపంలో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి, మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరిస్తారన్నారు.

## గౌడ సంఘం నూతన కమిటీ ఎన్నిక

బిజినేపల్లి, ఆగస్టు 15 : మండల కేంద్రంలోని ఆర్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో గురువారం గౌడ సంఘం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బాల్‌రాజ్‌గౌడ్, అధ్యక్షుడిగా వేణుగోపాల్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా చంద్రగౌడ్, సుదర్శన్‌గౌడ్, భగవంత్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా దామోదర్‌గౌడ్, సహాయ కార్యదర్శులుగా శంకర్‌గౌడ్, కోశాధికారి శ్రీశైలంగౌడ్, సాంస్కృతిక కార్యదర్శిగా నారాయణగౌడ్, కురుమూర్తిగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సాయికిరణ్‌గౌడ్, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్‌గౌడ్, భాస్కర్‌గౌడ్ తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా మండల మహిళా గౌడసంఘం అధ్యక్షురాలుగా అమృతమ్మ, ఉపాధ్యక్షురాలిగా సంధ్య, ప్రధాన కార్యదర్శిగా శిరీష, కోశాధికారిగా శ్రీదేవినిను ఎన్నుకున్నారు.

## 24 నుంచి గెల్వలాంబ మాత ఉత్సవాలు

వంగూరు, ఆగస్టు 15 : మండల కేంద్రంలో ఈనెల 24వ తేదీ నుంచి నిర్వహించే గెల్వలాంబ మాత బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్‌ను గురువారం ఎస్సై మహేందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. అమ్మవారి ఉత్సవాలు సజావుగా జరిగేలా ప్రతిఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వెంకటస్వామి, పండిత్‌రావ్, రమేశ్‌గౌడ్, హమీద్, ఎల్లాగౌడ్ పాల్గొన్నారు.